## మూడు గంటల కరెంటుతో రైతులకు కన్నీళ్లే..



డోర్నకల్: కాంగ్రెస్ పార్టీవాళ్ల ఇస్తామన్న మూడు గంటల కరెంట్‌తో ఎవుసం చేయడం కష్టం. ఈ కరెంట్‌తో రైతుకు కన్నీళ్లే తప్ప మిగిలేది ఏమీ లేదు. మళ్లీ కరెంట్ కష్టాలు మొదలైనట్టే. రైతు గోస తెలిసినోడెవ్వడూ 3 గంటల కరెంట్ ఇవ్వడు. 10 హెచ్‌పీ మోటరుతో రైతులు వ్యవసాయం ఎట్లా చేస్తారో రేవంత్‌రెడ్డికి తెలుసా? కాంగ్రెస్ నాయకులు మాటలు వింటుంటే విడ్డూరంగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ పడి కాలి పోతాయి. రైతులకు సీఎం కేసీఆర్ 24 కరెంట్ ఇస్తూ, రైతుబంధు, రైతు బీమా తది తర అనేక పథకాలు అందిస్తూ అండగా నిలిచిండు. ఇంత కన్న మంచి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు. మా మద్దతు కేసీఆర్‌కే ఉంటుంది. మళ్లీ కేసీఆర్ సార్ రావాలి.

*–తేజావత్ భిక్షం, రైతు, బొడ్రాయి తండా*

## డ్యాం నిండా నీళ్లు.. ఫుల్లుగా కరెంటు



నర్సింహులపేట: ఆరేళ్ల నుంచి ఆకేరువాగు నిండా నీళ్లు.. 9 ఏళ్ల సంది ఫుల్లు కరెంట్ ఉంటున్నది. మోటర్ వాగులో వేసింది గుంత ఇప్పటి దాక బయటకు తీసింది లేదు. పొలం నిండా నీళ్లు ఉంటున్నాయి. 24 గంటల కరెంటు రావడంతో ఎప్పుడు పడితే అప్పుడు మోటర్‌తో చెలుకలో పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నాం. కాంగ్రెస్ సర్కార్‌లో రాత్రి, పగలు కరెంటు ఎప్పుడు వస్తుందో తెల్వదు. అందరం ఒకేసారి మోటర్ పెడితే, మోటర్, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతయి. ఇప్పుడు ఆ సమస్యలు అస్సలు లేవు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అందరు సంతోషంగా ఉన్నారు. ఇంతకంటే ఏం కావాలె. తెలంగాణ రైతుబిడ్డను నేను కారుకు ఓటు వేస్తా, కేసీఆర్ సార్‌ను గెలిపించుకుంటా..

*–జాటోత్ రైలు, రైతు, లక్ష్మతండా*




తోడేళ్లగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి

డోర్నకల్, నవంబర్ 25: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పేదల పక్షపాతి అని పార్టీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాలూమియా అన్నారు. శనివారం తోడేళ్లగూడెంలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాల్లో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే ఆగ్రగామిగా నిలిపారన్నారు. ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని వివరించారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలు అందించిన ఘనతకేసీఆర్‌కు దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మన్నెగూడెం పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మదరావు, పీఏసీఎస్ డైరెక్టర్ భూమా రమేశ్, నాయకులు చెక్కుల నాగేశ్వరరావు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే రెడ్యానాయక్ నేతృత్వంలో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం అన్నారు. శనివారం 11వ వార్డు యాదవ్‌నగర్‌లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పదేళ్లలో రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొర్ర శ్రీనివాస్, కేశబోయిన వెంకటేశ్, బొబ్బల ఉపేందర్, దాసరి శ్రీను, మల్లేశం, సకినాల వెంకన్న, దేశబోయిన శ్రీను, రాందాసు, కొత్త నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



11వ వార్డులో ప్రచారం చేస్తున్న కోటిలింగం, పార్టీ శ్రేణులు

## కేసీఆర్‌తోనే పల్లెల్లో సమగ్రాభివృద్ధి

డోర్నకల్, నవంబర్ 25: సీఎం కేసీఆర్‌తోనే పల్లెల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని జడ్పీటీసీ పాడిశెట్టి కమల అన్నారు. శనివారం మన్నెగూడెంలో మ్యానిఫెస్టో వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ అందించారని, మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు కొండపల్లి రామ్మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరబాబు, జటంగి హైమావతి, నాయకులు రామ్మూర్తి, కుమార్, కల్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మన్నెగూడెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న జడ్పీటీసీ కమల

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- ప్రజా సమస్యలు పరిష్కరించేది రెడ్యానాయక్ మాత్రమే
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు



నర్సింహులపేట: పడమటిగూడెంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 25: కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అంధకారం అవుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ రవి అన్నారు. శనివారం మండలంలోని ఫకీరతండా, పడమటిగూడెం, బాసుతండా, బక్క తండా, అజ్మీరాతండా, గోపతండా, జగ్గుతండా జీపీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేది రెడ్యానాయక్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణను చీకటిగా మారుస్తారని, సీఎం కేసీఆర్ గ్రామాలు, తండాల్లో జీవన విధానం మార్చారని తెలిపారు. తెలంగాణ నాడు ఎట్లుండె.. ప్రస్తుతం ఎట్లున్నదో ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రైతులకు 3గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ రైతుల భూములను బీడుగా మార్చడాని ప్రయత్నిస్తోందన్నారు. అలాంటి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో భద్రు, వీరన్న, ముని, రెడ్యా, అజయ్, కిషన్, వెంకన్న, మధురెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, శ్రీశైలం, వేదయ్య పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటు వేయాలి**

ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మొద్దని, వారితో జాగ్రత్తగా ఉండాలని, అభివృద్ధి చేస్తున్న డీఎస్ రెడ్యానాయక్, బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని నాయకులు కోరారు. శనివారం మండలంలోని గ్రామాలు, తండాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్‌కు ఓటేస్తారా? 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేయడంతో పాటు గ్రామాలు, తండాలను అభివృద్ధి చేసిన ఘనత రెడ్యానాయక్‌దే అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు యాదగిరిరెడ్డి, దామోదర్‌రెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, లింగారెడ్డి, శ్రీను, రవి, సురేశ్, కర్ల నాగన్న, జగదీశ్వర్, వెంకట్‌రెడ్డి, వంశీ, వీరన్న, రమేశ్ పాల్గొన్నారు.

**రెడ్యానాయక్‌కు భారీ మెజార్టీ ఖాయం**

మరిపెడ: బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్ అన్నారు. శనివారం మ్యానిఫెస్టో పత్రులతో తాళ్ల ఊకల్, పాంబండతండా, ఎల్లంపేట, రాంపూరం, నీలికుర్తి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మళ్లీ గెలిస్తే ఇంటింటికీ సన్న బియ్యం, రూ.400కే వంట గ్యాస్, రూ.16వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద గృహిణులకు రూ.3వేలు, రూ.5,016 ఆసరా, దివ్యాంగులకు రూ.6,016లు అందించనున్నట్లు వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే డోర్నకల్ సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో స్థానికేతులకు స్థానం లేదన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి స్వయం పాలన అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.



నర్సింహులపేట: అజ్మీరా తండాలో మ్యానిఫెస్టో వివరిస్తున్న యాదగిరిరెడ్డి, నాయకులు



నర్సింహులపేట: ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

దంతాలపల్లి, నవంబర్ 25: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. దాట్ల గ్రామంలో సర్పంచ్ కొమ్మినేని రవీందర్, గున్నెపల్లిలో సర్పంచ్ వెంకటనారాయణ, బీరిశెట్టిగూడెంలో ఎంపీటీసీ రమణారెడ్డి, వాల్యతండలో సర్పంచ్ సోమ్లానాయక్, దుబ్బతండలో రవి, తూర్పుతండలో గౌతమ్‌రెడ్డి, దంతాలపల్లిలో శ్రీనివాస్‌రెడ్డి, నిధానపురంలో వెంకటేశ్వర్లు, పెద్దముప్పారంలో సంజీవరావు ఆధ్వర్యంలో మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దాట్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచ్ రవీందర్

## ఎయిడ్స్ నివారణపై అవగాహన

కేసముద్రం, నవంబర్ 25: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సంస్థ అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి సూచించారు. ప్రిన్సిపాల్ అజీజ్ బేగ్, అధ్యాపకులు నీల, కృష్ణ ప్రసాద్, బాలకృష్ణ, సిబ్బంది సరోజన, జ్యోతి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంతోపాటు, ఉగ్గంపల్లి, మంగోరిగూడెం, గుండంరాజుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం రెడ్యా గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు. గుండంరాజుపల్లిలో ఈవీఎంలతో ఓటర్లకు పార్టీ మండల నాయకులు రాంసింగ్, మురళీదర్‌రెడ్డి అవగాహన కల్పించి మాట్లాడారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే రెడ్యాను మరోసారి గెలిపించాలని కోరారు. అదేవిధంగా కళాకారుల బృందం సంపత్ ఆధ్వర్యంలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆట పాటతో స్థానికులకు వివరించారు. నాయకులు జక్కుల ఐలయ్య, శ్రీను, గంగన్న, శ్రీకాంత్, ప్రవీణ్, వల్లూరి చెన్నారెడ్డి, సర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



గుండంరాజుపల్లిలో మ్యానిఫెస్టో పత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు